సద్దుల పర్వం.. తన్మయత్వం

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

అమీర్‌పేట్: జెక్‌కాలనీ, సనత్‌నగర్ బస్టాండ్, బీకేగూడ బతుకమ్మ చౌరస్తాల్లో బతుకమ్మ వేడుకలకు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

న్యూ బోయిన్‌పల్లిలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

ముషీరాబాద్, అక్టోబర్ 10: ఆడపడుచుల ఆట.. పాటలతో బతుకమ్మ సంబురాలు ముషీరాబాద్ నియోజకవర్గంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. తీరొక్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలతో వందలాది మంది మహిళలు బతుకమ్మ చౌక్‌కు తరలివచ్చి సందడి చేశారు. ఉత్సవాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. అడిక్‌మెట్ రాంనగర్ గుండు వద్ద అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. సద్దుల బతుకమ్మ వేడుకల పర్వం తన్మయత్వంగా జరిగాయి.

సికింద్రాబాద్: సికింద్రాబాద్ సర్కిల్ కార్యాలయంలో మున్సిపల్ సహకార మజ్దూర్ యూనియన్ ఐఎన్‌టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ నాయకత్వంలో జోనల్ ఆఫీస్‌లో జోనల్ ప్రెసిడెంట్ కొడారి రాజు ఆధ్వర్యంలో వేడుకలు జరిగియి. డీసీ సుభాష్‌రావు, సర్కిల్-30 డీసీ సమ్మయ్య ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఐఎన్‌టీయూసీ నాయకులు విజయ్‌కుమార్‌యాదవ్, మహిళా నాయకురాలు మెర్సీ, మహిళా సెక్రెటరీ విజయ, అడిషనల్ జనరల్ సెక్రెటరీ శివకుమార్, వైస్ ప్రెసిడెంట్ ఏవీఎస్ గాంధీ, మోజస్, ప్రభాకర్, బాలకృష్ణ, మధు, రామ్‌లక్ష్మణ్, భాగేశ్ నర్సింగ్, ఆఫీస్ మెంబర్స్ పాల్గొన్నారు.

బేగంపేట్: బేగంపేట్‌లో బతుకమ్మ ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహించారు. మహిళలు, యువతులు అంబేద్కర్‌నగర్‌లోని కర్బలామైదాన్‌తో పాటు కాలనీల్లో, బస్తీల్లో బతుకమ్మ ఆడారు. తీరొక్క బతుకమ్మలను తయారు చేసి గౌరమ్మలను పూజించారు. అందమైన బతుకమ్మలతో యువతులు సందడి చేశారు.

ముషీరాబాద్: బతుకమ్మతో తరలివస్తున్న మహిళ, యువతులు

సికింద్రాబాద్: బతుకమ్మ వేడుకలకు హాజరైన నగర సీపీ సీవీ ఆనంద్

చిక్కడపల్లి: బతుకమ్మ వేడుకల్లో బీఆర్ఎస్ యువనేత ముఠా జయసింహ

బొల్లారం: బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలు, యువతులు బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడిపాడారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ హాజరై, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌తో కలిసి మహిళలకు బహుమతులు అందజేశారు

చిక్కడపల్లి: అశోక్‌నగర్‌లో జరిగిన బతుకమ్మ సంబురాల్లో ఎమ్మెల్యే ముఠాగోపాల్



సికింద్రాబాద్: జోనల్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకల్లో మహిళా ఉద్యోగులు

ముషీరాబాద్: రాంనగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, చిన్నారులు

బోయిన్‌పల్లి సొజన్యకాలనీలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మర్రి మమత, కాలనీవాసులు

బన్సీలాల్‌పేట్: బతుకమ్మ నిమజ్జనం చేస్తున్న కార్పొరేటర్ హేమలత

చిక్కడపల్లి: గాంధీనగర్ కార్పొరేటర్ పావని ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాల్లో ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, తదితరులు

బేగంపేట్‌లో వేడుకలకు బతుకమ్మలను తీసుకువస్తున్న మహిళ, చిన్నారులు

అమీర్‌పేట్: మెగా బతుకమ్మ వేడుకల్లో ఉత్తమ బతుకమ్మను తీర్చిదిద్దిన బాలయ్యనగర్‌కు చెందిన జ్యోతిగౌడ్‌కు బహుమతిని అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి

అమీర్‌పేట్: జైభారతి స్కూల్ చౌరస్తాలో ఆకుల మహేశ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో..

ఇంటర్నేషనల్ అసోసియేషన్స్ ఆఫ్ లయన్స్ క్లబ్ చార్టర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ లయన్స్ అధ్యక్షుడిగా నియమితులైన లయన్ సింగం శ్రీనివాస్‌రావును సన్మానించారు. మెరుగైన ఆరోగ్యం కోసం అవగాహన కల్పిస్తూ, వెయ్యికి పైగా ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించిన డాక్టర్ సింగం శ్రీనివాస్‌రావు అభినందనీయులని లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ కోటేశ్వర్‌రావు పేర్కొన్నారు. **– అమీర్‌పేట్, అక్టోబర్ 10**

సంతాప దినంగా ప్రకటించాలి

రతన్ టాటాకు నివాళులర్పిస్తున్న పులిగారి గోవర్ధన్‌రెడ్డి

చిక్కడపల్లి, అక్టోబర్ 10: రతన్ టాటా దేశ సంపద అని ఆయన మరణానికి నివాళిగా సంతాప దినంగా ప్రకటించాలని భారత ప్రభుత్వాన్ని అడ్వికేట్ జేఏసీ పులిగారి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ న్యాయవాదులు టాటాకు సంతాపం ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ రతన్ టాటా గొప్ప మానవతావాది అని, పేదల కోసం అనువణువూ అంకితం చేసిన మహానుబావుడని కొనియాడారు. ప్రపంచ పరిశ్రామికవేత్తలకే ఆదర్శం ఆయన జీవితం అన్నారు. న్యాయవాదులు సదానందం, లింగం, ప్రదీప్‌కుమార్, రాంరెడ్డి, హన్మంతరావు, మల్లేశం పాల్గొన్నారు.

బూడిదిగడ్డ ప్రజల సమస్యలు పరిష్కరించండి

సీసీ ప్యాచ్‌ను పరిశీలిస్తున్న ఆలకుంట హరి

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 10: తార్నాక డివిజన్ బూడిదగడ్డ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్ యూత్ విభాగం గ్రేటర్ అధ్యక్షుడు ఆలకుంట హరి డిమాండ్ చేశారు. గురువారం పర్యటించిన ఆయన అక్కడి సమస్యలు తెలుసుకున్నారు. మూడేళ్ల కిత్రం నూతన డ్రైనేజీ పైప్‌లైన్లు వేసినప్పటికీ, ఇప్పటి వరకు సీసీ ప్యాచ్ వర్క్ మాత్రం చేయకుండా వదిలివేశారని స్థానికులు చెప్పడంతో జలమండలి అధికారులను పిలిపించి, వారితో మాట్లాడి దానిని వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు. దుర్గామాత నిమజ్జనం నేపథ్యంలో గుంతలను పూడ్చాలని సూచించారు. రెగ్యులర్‌గా శానిటేషన్ సిబ్బంది రావడం లేదని ప్రజలు చెప్పడంతో సంబంధిత ఉద్యోగులతో మాట్లాడి క్రమంతప్పకుండా పారిశుధ్య పనులు చేయాలని కోరారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా, సంబంధిత అంశాన్ని ఎమ్మెల్యే పద్మారావు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రకమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు బలరాం, దేవన్న, హరి తదితరులు పాల్గొన్నారు.

నూతన డిజిటల్ కాన్ఫరెన్స్ హాల్ ప్రారంభం

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 10: ఓయూ సెంట్రల్ ఫెసిలిటీస్ ఫర్ రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ కాన్ఫరెన్స్ హాల్‌ను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మినారాయణ గురువారం ఆవిష్కరించారు. షాదాన్ ఎడ్యుకేషన్ సొసైటీ, డాక్టర్ వీఆర్‌కే ఎడ్యుకేషన్ సొసైటీ సహకారంతో ఈ హాల్‌ను నిర్మించారు. రమాబాయి భీంరావు అంబేద్కర్ డిజిటల్ కాన్ఫరెన్స్ హాల్‌గా నామకరణం చేశారు. రూ.90 లక్షల వ్యయంతో ఆధునిక హంగులతో ఏర్పాటు చేశారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఓయూలో మౌలికవసతుల కల్పనకు ప్రతిఒక్కరూ ముందుకురావాలని పిలుపునిచ్చారు. డిజిటల్ కాన్ఫరెన్స్ హాల్ ద్వారా విద్యార్థులు, పరిశోధకుల శిక్షణ, వర్క్‌షాప్ నిర్వహణకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినట్లైందని అన్నారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 10: మానవ జీవితం ఎంతో విలువైనదని, ప్రపంచవ్యాప్తంగా గత ఏడాది 8 లక్షల మంది వివిధ మానసిక కారణలతో ఆత్మహత్మకు పాల్పడ్డారని గాంధీ దవాఖాన సైకియాట్రిక్ విభాగం సహాయ ప్రొఫెసర్ డాక్టర్ కె.అనుపమ అన్నారు. అందుకే ఏవైనా మానసిక సమస్యలు ఉంటే వైద్యులను సంప్రదించాలని గాంధీ దవాఖానలోని బయటి రోగుల విభాగం వద్ద గురువారం వరల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్భాన్ని పురస్కరించుకొని గాంధీ సైకియాట్రి విభాగం ఆధ్వర్యంలో అవగాహన శిబిరం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక ఆందోళన, రుగ్మతలు, నిరాశ, ఒత్తిడి, విపక్షల కారణంగా అనేక మంది తీవ్రమైన మానసిక వ్యాధులకు గురవుతున్నారని అన్నారు. శరీరంలోని ఏ భాగంలో సమస్య తలెత్తినా వెంటనే వైద్యుల వద్దకు వెళ్లే ప్రజలు, మానసిక సమస్యలకు కూడా సైకియాట్రిస్ట్ వద్దకు వెళితే కౌన్సెలింగ్ ద్వారా ఉపశమనం లభిస్తుందని అన్నారు. మానసిక సమస్యలు ముదరక ముందే డాక్టర్లను కలిసి చికిత్స పొందాలని ఆమె సూచించారు.

గాంధీలో వరల్డ్ మెంటల్ హెల్త్ డే అవగాహన శిబిరంలో పాల్గొన్న సైకియాట్రిక్ విభాగం వైద్యులు

ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

సికింద్రాబాద్, అక్టోబర్ 10: సికింద్రాబాద్ మధురానగర్‌కాలనీలోని బంగారు మైసమ్మ అమ్మవారిని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పవన్‌కుమార్, అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ప్రకాశ్, ధనశేఖర్ పాల్గొన్నారు.

బొల్లారం: బోయిన్‌పల్లిలోని సంజీవయ్యనగర్, చిన్నతోకట్ట, పెద్ద తోకట్ట, ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి అమ్మవార్లకు పూజలు చేశారు. అనంతరం చిన్నపిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో రాము, రాజు, వరప్రసాద్, టింకు, సందీప్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. పలు ప్రాంతాల్లో పలువురు ప్రముఖులు అమ్మవార్లను దర్శించుకొని పూజలు నిర్వహించారు. అంతనంరం తీర్థప్రసాదాలను అందజేశారు.

కట్టమైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ నేత ముఠా జయసింహ పూజలు



సికింద్రాబాద్: మధురానగర్‌కాలనీలోని బంగారు మైసమ్మను దర్శించుకున్న హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్

బోయిన్‌పల్లి పోచమ్మ ఆలయంలో విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, అరుణ్‌యాదవ్



అడ్డగుట్ట: మెట్టుగూడలో ఎవర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత పూజలో పాల్గొన్న కార్పొరేటర్ సునీత

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేసిన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

నీతాఫల్‌మండి ఆలయంలో అన్నదానం ప్రారంభిస్తున్న బౌద్ధనగర్ మాజీ కార్పొరేటర్ ఉమాదేవి

ఎంపీ అనిల్‌కుమార్ దంపతులు బల్కంపేట ఎల్లమ్మను దర్శించుకున్నారు. ఆలయ ఈవో బి.కృష్ణ, చైర్మన్ సాయిగౌడ్ వారిని ఘనంగా సన్మానించారు.

బేగంపేట్: రాంగోపాల్‌పేట్ కళాసీగూడలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ కిరణ్మయి, అత్తెల్లి మల్లికార్జున్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ఆంజనేయులు..



బొల్లారం తోట ముత్యాలమ్మను దర్శించుకున్న బీఆర్ఎస్ నేత గజ్జెల నాగేశ్

వారాసిగూడ పూజలో మాజీ కార్పొరేటర్ కందినారాయణ, గోపాల్, మూర్తి, గరిగె తదితరులు

సీఎంకు ధన్యవాదాలు తెలిపిన బీసీ నేతలు

చిక్కడపల్లి, అక్టోబర్ 10: సమగ్ర కుల గణన రెండు నెలల్లో పూర్తిచేయాలని ఆదేశించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పలు బీసీ సంఘాల నాయకులు ధన్యావాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే శ్రీహరి, రిటైడ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, ఉప్పర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కొండా నాగేశ్వరరావుకు విజయనందిని పురస్కారం

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 10: ఓయూ సివిల్స్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండా నాగేశ్వరరావును విజయనందిని పురస్కారం వరించింది. వివిధ రంగాలలో చేస్తున్న కృషికి గుర్తింపుగా శిఖరం ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ ఏడాది విజయనందిని పురస్కారాలను ప్రదానం చేశారు. త్యాగరాయగానసభలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్రమంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి హాజరై పురస్కార గ్రహీతలకు అవార్డులు అందజేశారు. విద్య, సామాజిక రంగాల్లో నాగేశ్వరరావు చేస్తున్న సేవకు గుర్తింపుగా అవార్డును అందజేస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. అనంతరం కొండా మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. అవార్డుకు తనను ఎంపిక చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు మేధావులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు అభినందించారు.

ఎంఏ ఇంటర్నేషనల్ స్టడీస్ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 10: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఏ ఇంటర్నేషనల్ స్టడీస్ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 1వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 10: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీపీఈడీ, డీపీఈడీ పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్ దరఖాస్తుల స్వీకరణ గడువును పొడగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సుల నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి ఈనెల 21 వరకు టీఎస్ ఆన్‌లైన్ సెంటర్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రూ.200 అపరాధరుసుంతో కలిపి 23 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరేవారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి, ఈనెల 30వ తేదీ వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

మజ్దూర్ యూనియన్‌ను గెలిపించండి

మారేడ్‌పల్లి, అక్టోబర్ 10: దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ట్రేడ్ యూనియన్ గుర్తింపు ఎన్నికల సందర్భంగా మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. సికింద్రాబాద్ యూనియన్ కార్యాలయం నుంచి లేఖ భవన్, హైదరాబాద్ భవన్, సంచాలన్ భవన్ మీదుగా కొనసాగింది. యూనియన్ జనరల్ సెక్రటరీ సీహెచ్ శంకర్‌రావు ఆధ్వర్యంలో మజ్దూర్ యూనియన్ బృందం పీసీపీఓ శ్రీనివాస్ నామినేషన్ వేశారు. శంకర్‌రావు మాట్లాడుతూ ఎన్నికల్లో మజ్దూర్‌కే పట్టం కట్టాలని రైల్వే కార్మికులకు పిలుపునిచ్చారు. జోనల్ అధ్యక్షుడు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మరళీధరన్, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ ఉదయభాస్కర్, భారటే, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, సరోజిని, రవీందర్, కృష్ణ, బుచ్చిరెడ్డి, వరప్రసాద్, ఖాజాబాబా పాల్గొన్నారు.